**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.15-11-2021.**

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చర్యలు చేపట్టిన విజయవాడ పోలీసులు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రశాంతంగా జీవించేందుకు, శాంతి భద్రతలు పరిరక్షించి, విజయవాడను సురక్షిత మరియు నేర రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు విజయవాడ పోలీస్ శాఖ పలు శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాలపై నగరంలో శాంతి భద్రతలకు, సామాన్య ప్రజా జీవనానికి విఘాతం కలిగిస్తూ, అవాంఛనీయ సంఘటనలకు, అల్లర్లకు పాల్పడే రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌లు, అలాగే వివిధ రకాల నేరగాళ్లపై కఠిన వైఖరిని అవలంభిస్తూ, వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవడం జరుగుతోంది. వీరి నేరాలను పూర్తిగా కట్టడి చేసే క్రమంలో వారి పాత నేర చరిత్ర, ప్రస్తుత జీవన విధానం మరియు యాక్టివ్‌గా ఉన్న వారి వివరాలు సేకరించి, ఆయా పోలీస్ స్టేషన్‌లలో తరచుగా కౌన్సిలింగ్‌లు నిర్వహించడం, వీరిపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరుగుతోంది. ముఖ్యంగా నేరాల్లో పాల్గొంటున్న వ్యక్తులను గుర్తించి, వారిని నగరం నుండి బహిష్కరించడం జరుగుతోంది.

**ఈ క్రమంలో ది.15.11.2021వ తేదీ (అనగా 14వ తేదీ ఉదయం 5 గంటల నుండి 15 వ తేదీ ఉదయం 5 గంటల వరకు)** విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి విజయవాడ పోలీస్ కమీషనరేట్ పరిధిలో **గంజాయి సేవించే ముగ్గురిని అదుపులోనికి తీసుకుని వారిపై ఒక బైండోవర్ కేసు నమోదు చేయడమైనది. బహిరంగ ప్రదేశాలలో మద్యం త్రాగుతూ పట్టుబడిన 27 మందిని అదుపులోకి వారిలో 8 మందిపై 2 ఐ.పి.సి కేసులు మరియు మిగిలిన 19 మందిపై 19 పెట్టీ కేసులు** నమోదు చేయడం జరిగింది. అలాగే ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిల్లో ఉన్న రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లు, బ్లేడ్ బ్యాచ్, గంజాయి విక్రయదారులు, గంజాయి సేవించే వారు, వివిధ రకాల నేరగాళ్లు మరియు చెడు నడత కలిగిన వ్యక్తులకు పోలీస్ అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించి, వారి నేర ప్రవృత్తిని మార్చుకోవాలని హెచ్చరించడం జరిగింది.

ఈ కౌన్సిలింగ్ ద్వారా సంఘంలో సామాన్య ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ ప్రజా జీవనానికి భంగం కలిగించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న పక్షంలో వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, నేర ప్రవృత్తిని మార్చుకోని వారిని ఉపేక్షించకుండా, నగర బహిష్కరణ చేయడానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించడమైనది.

--xx--